తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక





హైదరాబాద్ శనివారం 02 - 05 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 4


# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనపు వసూళ్లు



**ప్రజావారధి/ఆలేరు**

మోటకొండూరు మండలం అమ్మనబోలు, అబీద్ నగర్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులపై అదనపు భారం మోపుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్వింటాల్‌కు రూ.2.50 చొప్పున వసూలు చేస్తున్నారని, “డెవలప్మెంట్” పేరుతో పాటు భూ యజమానికి ఇవ్వాల్సిన రెంట్‌ను కూడా రైతుల నుంచే వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే కొనుగోలు కేంద్రం గ్రామం నుంచి వెళ్లిపోతుందనే వదంతులు వ్యాపించడంతో భయాందోళనలకు గురైన రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో ఈ మొత్తాన్ని చెల్లిస్తున్నామని చెప్పారు. కేంద్రం గ్రామంలోనే కొనసాగాలనే ఉద్దేశంతోనే ఈ భారం భరిస్తున్నామని పేర్కొంటున్నారు. ఇదిలా

- రైతుల నుంచి క్వింటాలుకు రూ.2.50 వసూలు
- రైతులపై అదనపు భారం, బెదిరింపుల ఆరోపణలు

ఉండగా, హమాలీలకు రూ.30 చెల్లించే సమయంలోనే 40 కేజీల బస్తాకు అదనంగా రూ.1 చెల్లిస్తున్నామని రైతులు వెల్లడించారు. ఒక క్వింటాల్‌కు రైతుల నుంచి రూ.2.50 అదనంగా భారం పడుతోందని తెలిపారు. పీఏసీఎస్ అధికారులను అడిగితే పొంతనలేని సమాధానాలు ఇస్తున్నారని చెబుతున్నారు. అన్నదాతలపై పడుతున్న ఈ అదనపు భారం నుంచి ప్రభుత్వం వెంటనే విముక్తి కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## డబ్బులు ఇవ్వకుంటే..

**తొట్టె మహేష్, రైతు, అమ్మనబోలు**



కేంద్రం నిర్వాహకులు చెప్పిన విధంగా డబ్బులు ఇవ్వకుంటే గ్రామం నుంచి ధాన్యం సెంటర్ తీసేస్తామని పీఏసీఎస్ నిర్వాహకులు బెదిరిస్తున్నారు. గ్రామంలో కొంత మంది సెంటర్ అభివృద్ధి కోసం బస్తాకు ఒక రూపాయి చెల్లించాలని నిర్ణయం తీసుకోవడంతో చెల్లిస్తున్నాం. కొనుగోలు కేంద్రం గ్రామం నుంచి వెళ్లిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో క్వింటాల్‌కు రూ.2.50 చెల్లిస్తున్నాం. భూ యజమానికి కిరాయి చెల్లించేందుకు అధికారులు ముందుకు రాకపోవడంతో మేమే డబ్బులు చెల్లించాల్సి వస్తోంది. ఒక బస్తాకు సుమారుగా 450 గ్రాములు అదనంగా తూకం వేస్తున్నారు. చెప్పినట్లు వినకుంటే అమ్మనబోలు గ్రామం నుంచి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తీసేస్తామని పీఏసీఎస్ నిర్వాహకులు బెదిరిస్తున్నారు.



# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే

**ప్రజావారధి/మోత్కూరు**
మేడే కార్మిక దినోత్సవాన్ని శుక్రవారం మోత్కూరులో బీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండ్, పోతాయగడ్డ వద్ద బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు జంగ సతీష్, బీఆర్ఎస్‌కేవీ జెండాను కూరెళ్ల నాగరాజు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మార్కెట్ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు కొండ సోంమల్లు, కౌన్సిలర్ సుల్తాన్ స్వామి, డీవీఎంఎస్ జిల్లా మెంబర్ దాసరి తిరుమలేష్,



నాయకులు చౌగోని సత్యంగౌడ్, పురుగుల మల్లయ్య, చేతరాశి వెంకన్న, కంచర్ల క్రాంత్ కుమార్ రెడ్డి, మొరిగాల శ్రీను, జంగ శివ, బందెల శీను, కూరెళ్ల రమేష్, చుక్క అశోక్, దాసరి నవీన్, దాసరి ఎలంధర్, చెడిపెల్లి ఆనంద్, కూరెళ్ల సైదులు, ఉప్పల రమేష్, బుర్ర వెంకన్న, దాసరి నరేష్, జంగ సురేష్, కూరెళ్ల సురేష్, మరాటి స్వామి, గజ్జెల మల్లిఖార్జున, కందుకూరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీలక్ష్మీనర్సింహాస్వామి పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో..

## ఘనంగా మేడే

ప్రజావారధి/మోత్కూరు

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో శ్రీలక్ష్మీనర్సింహాస్వామి పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీలక్ష్మీనర్సింహాస్వామి పెయింటింగ్ యూనియన్ అధ్యక్షుడు కూరెళ్ల కృష్ణ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడేను స్ఫూర్తిగా తీసుకుని కార్మికులంతా ఐక్యంగా ఉండాలని, కష్టాన్ని నమ్ముకుని పనిచేసే శ్రమజీవులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు బూడిద మల్లేష్, పందుల యాదగిరి, ప్రధాన కార్యదర్శి కూరెళ్ల వెంకటేష్, కూరెళ్ల కిరణ్, కూరెళ్ల రమేష్, కార్యవర్గ సభ్యులు కూరెళ్ల మహేష్, కూరెళ్ల ప్రవీణ్, కూరెళ్ల ప్రశాంత్, వస్తువ్వుల వినోద్, కూరెళ్ల రమేష్, కూరెళ్ల కల్యాణ్, కూరెళ్ల సందీప్, చిప్పలపల్లి రాజశేఖర్, పల్లెర్ల కుమారస్వామి, మందుల హరీష్, కూరెళ్ల నర్సింహ, కూరెళ్ల ప్రశాంత్, గడిపాక మల్లేష్, నకిరేకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

# మేడే స్ఫూర్తితో కార్మిక పోరాటాలు ఉధృతం చేయాలి



**ప్రజావారధి/మోత్కూరు**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా శుక్రవారం మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు రక్తం ధారపోసి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల పట్ల అత్యంత క్రూరంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. దశాబ్దల పోరాట ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కార్పొరేట్లకు మేలుచేసే విధంగా 4 లేబర్ కోడ్లను తీసుకరావడం దుర్మార్గం అన్నారు. 8 గంటల పనిదినం స్థానంలో 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా కార్మికులకు తిరిగి 1886 నాటి బానిసత్వ కాలంలోకి నెట్టి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, సీనియర్ నాయకులు ఎన్నం వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, మెండు శేఖర్ రెడ్డి, నారబోయిన వెంకటమ్మ, కక్కిరేణి నర్సయ్య, రాంపాక రాములు, ఎలుగు పాపిరెడ్డి, పానుగుల నవీన్, గోపి పాల్గొన్నారు.